ప్రమాదాలకు కేంద్రంగా అప్రోచ్ రోడ్లు

- ఎంఐజీకాలనీ నుంచి లింగంపల్లికి వెళ్లే రహదారుల్లో తరచూ ప్రమాదాలు
- ప్రమాదకరంగా మారిన మూలమలుపులు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఖేల్‌కాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే బీహెచ్‌ఈఎల్ ఎంఐజీ-లింగంపల్లి ప్రధాన రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీ ఫేజ్-1 నుంచి లింగంపల్లికి వెళ్లే రెండు ప్రధాన అప్రోచ్ రహదారుల్లో నిత్యం వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు మలుపుల మధ్య ప్రమాదాలకు గురవుతుండగా, వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, రహదారిపై వాహనాలు అతి వేగంగా వెళ్లడంతో పాటు ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఈ మలుపంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఎటువంటి హెచ్చరిక సూచికలు కూడా లేవు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు జీహెచ్‌ఎంసీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ స్పందించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోపక్క కాలనీ సొసైటీ ఉన్నప్పటికీ కార్యవర్గం లేకపోవడంతో కార్యకలాపాలు స్తంభించాయి.



రెండు రహదారులపై ప్రమాదాలు..

కాలనీకి రెండువైపులా ఉన్న ప్రధాన అప్రోచ్ రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నా డివిజన్ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ అధికారులు సైతం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై మండిపడుతున్నారు. ఎంఐజీకాలనీతో పాటు విద్యుత్‌నగర్, తెల్లాపూర్, కొల్లూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఇటు నుంచే వెళుతుండడంతో రెండు ప్రధాన రహదారులు రద్దీగా ఉంటున్నాయి. రాత్రి వేళల్లో ప్రతిరోజూ ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. ప్రమాదపు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ప్రమాదాలకు నెలవుగా మారిన మలుపులు

అధికారులు స్పందించడం లేదు



ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు. ప్రమాదాల్లో గాయపడిన వారు మృతి చెందుతున్నా ప్రజాప్రతినిధుల్లో చలనం లేకపోవడం శోచనీయం. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి వేగాన్ని నియంత్రించాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లేదు. దీనికి తోడు మలుపు వద్ద ఏపుగా చెట్లు పెరిగాయి. విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీంతో అప్రోచ్ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి.

- గోర్తి శ్రీనివాస్, ఎంఐజీకాలనీ

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొంటారు.

ఫంక్షన్‌హాల్ ప్రారంభం



కల్యాణమండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం 15వ వార్షికోత్సవం, నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయంలో నిర్మించిన కల్యాణ మండపం స్థానికులకు ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్‌హాల్‌లో శుభకార్యాలు, సమావేశాలు, సభలు, జన్మదిన వేడుకలు నిర్వహించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి, భూమయ్య, అమర్నాథ్ స్వామి, సుధాకర్, పోశెట్టిగౌడ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ



పడిపూజకు హాజరైన అయ్యప్పస్వాములు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణతో కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాలు మారుమోగాయి. శనివారం రాత్రి కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్‌లో సన్‌రైజ్ ఇన్‌ఫ్రా ప్రాపర్టీస్ ఎండీ, కన్నెస్వామి పమ్మి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. అరుణ్ గురుస్వామి పూజను ప్రారంభించారు. వేలాది మంది అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు హాజరై మహాపడిపూజను వీక్షించి భక్తితో పరవశించిపోయారు. పూజ అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 45, బెండకాయ 55, పచ్చి మిర్చి 35, బజ్జీ మిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 50, చిక్కుడుకాయ 55, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 26, కీర 23, దోసకాయ 23, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగకాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



సహఫంక్తి భోజనాలు చేస్తున్న కాలనీవాసులు

ఉత్సాహంగా 'శ్రీలా వనం మనం'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ శ్రీలా పార్క్ ప్రైడ్‌లో ఆదివారం నిర్వహించిన 'శ్రీలా వనం మనం' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. శ్రీలా పార్క్‌ప్రైడ్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ పార్కులో కాలనీ వాసుల ఐక్యత, పరిచయ కార్యక్రమం, ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా అందరూ సరదాగా ముచ్చట్లతో ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సహఫంక్తి భోజనాలు చేశారు. నిర్వాహకులకు నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు.

26న బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

ఎల్బీనగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనవరి 26న ఉచిత బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు బ్రాహ్మణ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షుడు మోత్కూరు రామేశ్వరరావుతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, నాగోల్ రాక్‌టౌన్‌కాలనీలోని గోటేటి కల్యాణ వేదికలో జనవరి 26న బుధవారం ఉచిత బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వివాహ పరిచయ వేదికను రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 7036002288 మొబైల్‌లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య భాస్కరమూర్తి, విజయలక్ష్మి, గొల్లపూడి శర్మ తదితరులు ఉన్నారు.



సమావేశంలో పాల్గొన్న కావలి గణేష్ తదితరులు

'డబుల్' ఇళ్ల వాసుల సమస్యల పరిష్కారానికి కృషి

- మాజీ సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వాసులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం కాలనీలో ప్రత్యేకంగా సమావేశమై చర్చించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూమ్ వాసుల కాలనీలో వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలతో పాటు లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు నర్సింగరావు, జనరల్ సెక్రటరీ మాజర్‌బాయ్, వాపుల శ్రీనివాస్, దొంతి మహేష్, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వాసులు పాల్గొన్నారు.



రన్‌ను ప్రారంభిస్తున్న అతిథులు



రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు

వ్యాయామంతో ఆరోగ్యవంతమైన జీవనం

కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్‌రావు

గచ్చిబౌలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బలమైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో శ్రీటీఎంటీ, కిమ్స్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో 5కె, 10కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్‌రావు జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం కోసం నడక, రన్నింగ్ చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దోహదపడతాయన్నారు. రిటైర్డ్ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ నీరజ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఉత్సాహం ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అప్పుడే శారీరకంగా, మానసికంగా ఎదుగుతారన్నారు. ఈ రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై హెచ్‌సీయూ మీదుగా తిరిగి స్టేడియం వరకు కొనసాగింది. కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, చైర్మన్ భద్రారెడ్డి, అర్జున అవార్డు గ్రహీత అనూప్‌కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు జుంబా మ్యూజిక్ డ్యాన్స్‌తో రన్నర్లను అలరించారు.

సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- పార్టీ కార్యకర్తలకు సీపీఐ మండల కార్యదర్శి పిలుపు

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండల సీపీఐ కౌన్సిల్ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి జి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, సొంత ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, డిసెంబరులో జరగబోయే సీపీఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తదితర అంశాలపై మాట్లాడారు. శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యత్వం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి మనోచారి, ఇందిరానగర్ కార్యదర్శి చంద్రమ్మ, దావీదు, పాండు, పెంటయ్య, నారాయణ, ఉమాదేవి, నిర్మల, మాధవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమామహేష్

హాస్టళ్లు, గురుకులాలకు భవనాలు నిర్మించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

కవాడిగూడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను అమ్మవద్దని, ఆ స్థలాల్లో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద వందలాది మంది విద్యార్థులతో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను అమ్మితే భావి తరాలకు ఏమి మిగులుతుందని ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. భవన నిర్మాణాలకు 80శాతం గ్రాంట్ కేంద్రప్రభుత్వం ఇస్తుందని మల్టీనేషనల్ కంపెనీల నుంచి సీఎస్‌ఆర్ ఫండ్స్ తీసుకొని భవనాలను నిర్మించాలని దీనికి పార్లమెంటు సభ్యులం కృషి చేస్తామని ఆయన అన్నారు. అద్దె భవనాల్లో విద్యార్థులు చాలిచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మిస్తే హాస్టల్, గురుకుల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆయన అన్నారు. హాస్టళ్లకు ఎనిమిది నెలల మెస్ బిల్లులు బకాయిలు వెంటనే చెల్లించాలని, అద్దెభవనాల బకాయిలు కూడా మూడేళ్లుగా చెల్లించడం లేదని వీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



విద్యార్థులతో ఇందిరాపార్కు వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంపీ ఆర్ కృష్ణయ్య

మొత్తం ఫీజు చెల్లించాలి..

ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, పీజీ, డిగ్రీ, ఇంటర్ కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని ఈ కోర్సులకు ఉన్న ఫీజుల గరిష్ఠ పరిమితిని ఎత్తివేసి గతంలో మాదిరిగా పూర్తి ఫీజులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలకు 240 రెసిడెన్షియల్ పాఠశాలలు, 150 బీసీ కాలేజీ హాస్టళ్లను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి హాస్టళ్లలో నాలుగు నుంచి పది కంప్యూటర్లు, లైబ్రరీ బుక్స్ అందుబాటులో ఉంచాలన్నారు. కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బాలికలకు రూ.1000, బాలురకు రూ.800 పాకెట్ మనీ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్‌కుమార్, బీసీ సంఘాల నేతలు జి అనంతయ్య, పగిళ్ల సతీష్, శివకుమార్‌యాదవ్, సి రాజేందర్, భీంరాజ్, అజయ్, అంజిగౌడ్, బోయ గోపీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రాహ్మణ కార్తీక వనసమారాధన



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నటుడు సాయికుమార్



కార్యక్రమానికి హాజరై డ్యాన్స్ చేస్తున్న సినీ హీరో ఆది

నిజాంపేట నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బ్రాహ్మణ ఐక్య వేదిక కార్తీక సమారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమలో 50 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ నటుడు పి.సాయికుమార్‌ను బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులు ఘనంగా సత్కరించారు. సాయికుమార్ మాట్లాడుతూ, తన వృత్తి పరమైన ప్రయాణంలో తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తనపై చూపిస్తున్న ప్రేమ, గౌరవానికి బ్రాహ్మణ ఐక్య వేదిక సమాజానికి ధన్యవాదాలు చెప్తున్నానన్నారు. కవి, గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ ఏవీఆర్ మూర్తి సమాజ అభ్యున్నతి కోసం నిరంతం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి అర్చన, డాక్టర్ శ్వేతా బృందం సభ్యులు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి. ప్రభాకర్‌రావు, త్యాగరాజ గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేడు కేపీహెచ్‌బీ ఐదోఫేజ్‌లో కార్తీక వనభోజనాలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఐదోఫేజ్ హెచ్‌ఐజీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ముక్కంటి ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి కమ్యూనిటీహాల్, పార్కు-1లో ప్రారంభమవుతాయన్నారు. ప్రజల్లో ఐక్యతను చాటేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ముందుగా వనమహోత్సవ పూజ అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి వనభోజన కార్యక్రమం ఉంటుందన్నారు. హెచ్‌ఐజీ నివాసితులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కూన శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచారం

షాపూర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లోని మధురానగర్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలతో కలిసి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన ప్రెస్‌మీట్‌లో శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

బోరబండ స్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

అల్లాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైదరాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కల్గిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు..

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12
మధ్యాహ్నం: 12:01&&
సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 19:22, 19:15++
రాత్రి: 20:11, 20:22, 20:42++, 21:02, 21:07, 21:41&&, 21:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++
అర్ధరాత్రి: 00:17

ఫలక్‌నుమా వైపు (వయా బేగంపేట, సికింద్రాబాద్, కాచిగూడ, మలక్‌పేట)..

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&
సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 19:36
రాత్రి: 20:11&&, 20:16++, 21:41, 21:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్ వైపు(వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)..

ఉదయం: 07:20, 08:15, 10:05
సాయంత్రం: 16:20++&&, 17:30, 19:10
రాత్రి: 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి)..
ఉదయం: 10:26
సాయంత్రం: 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)..

సాయంత్రం: 17:36

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

మీ కోసం..

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. మీ వార్డు పరిధిలో ప్రధాన రోడ్లతో పాటు గల్లీల్లో రోడ్లు వేయలేదా? గుంతలు పడి ఉన్నాయా? రోడ్లపై నీరు నిలుస్తుందా? ఎవరైనా వ్యక్తిగత పనుల కోసం రోడ్లను తవ్వుతున్నారా? ఇలాంటివి ఏమి ఉన్నా ఫోన్‌లో కూడా అధికారులకు సమాచారం అందించి వాటికి పరిష్కారం ఎప్పటిలోగా చూపుతారో అడిగి తెలుసుకోవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డి. గోవర్ధన్ గౌడ్	9154299633
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్- జి.నిఖిల్ రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి, జి.ఆశా, ఏఈ	7331189482
బాలానగర్, సీహెచ్ సునీల్ కుమార్, ఏఈ	7331170683
కూకట్‌పల్లి, కె.సాయి ప్రసన్న, ఏఈ	7995007398
వివేకానందనగర్, ఆర్.నిఖిల్, ఏఈఈ	9948152336
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆర్. రమేష్	9909732030
హైదర్‌నగర్- సీలం రాజీవ్, ఏఈఈ	7995009083
ఆల్విన్‌కాలనీ, ఎస్.శ్రావణి, ఏఈ	7337557252
మూసాపేట్ సర్కిల్..	
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఇ.యు. రమేష్	9949994029
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
బాలాజీనగర్, వర్షిణి, ఏఈఈ	9381121636
అల్లాపూర్, ముడావత్ రంజిత్, ఏఈ	7337367270
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్రవంతి	9701362691
మూసాపేట్, శైలజ, ఏఈఈ	9347357473
ఫతేనగర్- పొడుగు రాధాకృష్ణ, ఏఈఈ	9703896873



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్

వివేకానందనగర్‌లో వనభోజనాలు

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని కాలనీ అపార్ట్‌మెంట్స్‌లో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో వారు పాల్గొన్నారు. వివేకానందనగర్ డివిజన్ ఏఎస్‌రాజునగర్ కాలనీలో డిఫెన్స్ సివిలియన్ ఆఫీసర్స్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీకమాస వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే గాంధీ పాల్గొని కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి సావనీర్-2025ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



కల్యాణమండపం ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

ఫంక్షన్‌హాల్ ప్రారంభం

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫేజ్-2లోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయం 15వ వార్షికోత్సవం, నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయంలో నిర్మించిన కల్యాణ మండపం స్థానికులకు ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్‌హాల్‌లో శుభకార్యాలు, సమావేశాలు, సభలు, జన్మదిన వేడుకలు నిర్వహించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదవరెడ్డి, భూమయ్య, అమర్నాథ్ స్వామి, సుధాకర్, పోశెట్టిగౌడ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమామహేష్

సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

● పార్టీ కార్యకర్తలకు సీపీఐ మండల కార్యదర్శి పిలుపు

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి మండల సీపీఐ కౌన్సిల్ సమావేశం ఆదివారం పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి జి.కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయాలని, సొంత ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, డిసెంబరులో జరగబోయే సీపీఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తదితర అంశాలపై మాట్లాడారు. శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యత్వం పెంచాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి మనోచారి, ఇందిరానగర్ కార్యదర్శి చంద్రమ్మ, దావీదు, పాండు, పెంటయ్య, నారాయణ, ఉమాదేవి, నిర్మల, మాధవి తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన కల్వర్టుతో ఇబ్బందులు

హైటెక్‌సిటీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్-3 నుంచి సున్నం చెరువు మీదుగా మాదాపూర్ వెళ్లే ప్రధాన రహదారిలోని కల్వర్టు శిథిలమైంది. హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో ఈ కల్వర్టు ఉండడంతో జీహెచ్ఎంసీ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదు. నిత్యం వేలాది వాహనాలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఉదయం 8 గంటల నుంచి 11 వరకు, సాయంత్రం 6 గంటల నుంచి 7.30 వరకు నిత్యం ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు సతమతమవుతున్నారు. రహదారి మధ్యలో నాలాపై ఉన్న కల్వర్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండు నెలల క్రితం హైడ్రా కమిషనర్ ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షం పడినప్పుడు కల్వర్టు పైనుంచి నీరు ప్రవహించడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి నాలా పైకప్పునకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

హైటెక్‌సిటీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నల్గొండకు చెందిన కూచిపూడి నాట్యగురువు కల్యాణి చంద్రశేఖర్ శిష్య బృందం కూచిపూడి నాట్య ప్రదర్శనతో అలరించారు. మూషిక వాహన, జయ జనార్ధన, పుష్పాంజలి, విఘ్నేశ్వర ప్రార్ధన, అయిగిరి నందిని, సీతాకల్యాణం, శ్రీ విజ్ఞరాజాం భజే, తిల్లాన, శివ శివ, నారాయణతే, శివతాండవం వంటి అంశాలను మోక్షిత, మాన్యశ్రీ, లక్ష్మి ప్రసన్న, గుణశ్రీ, ఆరాధ్య, వర్షిక తదితరులు ప్రదర్శించి ప్రేక్షకులను మెప్పించారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ సభ్యులు

26న బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక

ఎల్‌బీనగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో జనవరి 26న ఉచిత బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేస్తున్నట్లు బ్రాహ్మణ సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఎల్‌బీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షుడు మోత్కూరు రామేశ్వరరావుతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, నాగోల్ రాక్‌టౌన్‌కాలనీలోని గోటేటి కల్యాణ వేదికలో జనవరి 26న బుధవారం ఉచిత బ్రాహ్మణుల వివాహ పరిచయ వేదిక నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వివాహ పరిచయ వేదికను రాష్ట్రంలోని బ్రాహ్మణులంతా సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 7036002288 మొబైల్‌లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య భాస్కరమూర్తి, విజయలక్ష్మి, గొల్లపూడి శర్మ తదితరులు ఉన్నారు.

ప్రమాదాలకు కేంద్రంగా అప్రోచ్ రోడ్లు

- ఎంఐజీకాలనీ నుంచి లింగంపల్లికి వెళ్లే రహదారుల్లో తరచూ ప్రమాదాలు
- ప్రమాదకరంగా మారిన మూలమలుపులు
- ఫిర్యాదులకు స్పందించని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఖైల్‌కాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే బీహెచ్ఈఎల్ ఎంఐజీ-లింగంపల్లి ప్రధాన రహదారి ప్రమాదాలకు కేంద్రంగా మారింది. భారతీనగర్ డివిజన్ ఎంఐజీకాలనీ ఫేజ్-1 నుంచి లింగంపల్లికి వెళ్లే రెండు ప్రధాన అప్రోచ్ రహదారుల్లో నిత్యం వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు మలుపుల మధ్య ప్రమాదాలకు గురవుతుండగా, వాహనదారులు తీవ్ర గాయాల పాలవుతున్నారు. వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, రహదారిపై వాహనాలు అతి వేగంగా వెళ్లడంతో పాటు ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో ఈ మలుపంటేనే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఎటువంటి హెచ్చరిక సూచికలు కూడా లేవు. ఇక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు పలుమార్లు జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించుకున్నప్పటికీ స్పందించకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోపక్క కాలనీ సొసైటీ ఉన్నప్పటికీ కార్యవర్గం లేకపోవడంతో కార్యకలాపాలు స్తంభించాయి.



రెండు రహదారులపై ప్రమాదాలు..

కాలనీకి రెండువైపులా ఉన్న ప్రధాన అప్రోచ్ రోడ్లపై ప్రమాదాలు జరుగుతున్నా డివిజన్ ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ అధికారులు సైతం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంపై మండిపడుతున్నారు. ఎంఐజీకాలనీతో పాటు విద్యుత్‌నగర్, తెల్లాపూర్, కొల్లూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఇటు నుంచే వెళుతుండడంతో రెండు ప్రధాన రహదారులు రద్దీగా ఉంటున్నాయి. రాత్రి వేళల్లో ప్రతిరోజూ ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారింది. ప్రమాదపు మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.



ప్రమాదాలకు నెలవుగా మారిన మలుపులు

అధికారులు స్పందించడం లేదు



ప్రధాన రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదు. ప్రమాదాల్లో గాయపడిన వారు మృతి చెందుతున్నా ప్రజాప్రతినిధుల్లో చలనం లేకపోవడం శోచనీయం. స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి వేగాన్ని నియంత్రించాలని జీహెచ్ఎంసీ అధికారులకు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లేదు. దీనికి తోడు మలుపు వద్ద ఏపుగా చెట్లు పెరిగాయి. విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీంతో అప్రోచ్ రోడ్డుపై ప్రమాదాలు జరుగుతున్నాయి.

- గోర్తి శ్రీనివాస్, ఎంఐజీకాలనీ

వ్యాయామంతో ఆరోగ్యవంతమైన జీవనం

● కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్‌రావు

గచ్చిబౌలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బలమైన, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో శ్రీటీఎంటీ, కిమ్స్ ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో 5కె, 10కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన భాస్కర్‌రావు జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనం కోసం నడక, రన్నింగ్ చేయాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి దోహదపడతాయన్నారు. రిటైర్డ్ మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ నీరజ మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాలు మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారికి ఉత్సాహం ఇస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అప్పుడే శారీరకంగా, మానసికంగా ఎదుగుతారన్నారు. ఈ రన్ గచ్చిబౌలి స్టేడియం నుంచి ప్రారంభమై హెచ్‌సీయూ మీదుగా తిరిగి స్టేడియం వరకు కొనసాగింది. కార్యక్రమంలో మల్లారెడ్డి విశ్వవిద్యాలయం వైస్ చైర్మన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, చైర్మన్ భద్రారెడ్డి, అర్జున అవార్డు గ్రహీత అనూప్‌కుమార్ పాల్గొన్నారు. అంతకుముందు జుంబా మ్యూజిక్ డ్యాన్స్‌తో రన్నర్లను అలరించారు.



రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు



రన్‌ను ప్రారంభిస్తున్న అతిథులు

హాస్టళ్లు, గురుకులాలకు భవనాలు నిర్మించాలి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య

కవాడిగూడ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను అమ్మవద్దని, ఆ స్థలాల్లో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద వందలాది మంది విద్యార్థులతో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణాలకు 80శాతం గ్రాంట్ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, మల్టీనేషనల్ కంపెనీల సీఎస్ఆర్ ఫండ్స్‌తో భవనాలను నిర్మించాలని, దీనికి పార్లమెంటు సభ్యులు కృషి చేస్తారన్నారు. అద్దె భవనాల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మిస్తే హాస్టల్, గురుకుల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. హాస్టళ్లకు ఎనిమిది నెలల మెస్ బిల్లులు వెంటనే చెల్లించాలని, అద్దె భవనాల బకాయిలు మూడేళ్లుగా చెల్లించడం లేదని వీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



విద్యార్థులతో ఇందిరాపార్కు వద్ద భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న ఎంపీ ఆర్ కృష్ణయ్య

మొత్తం ఫీజు చెల్లించాలి..

ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ, డిగ్రీ, పీజీ, ఇంటర్ చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీలకు 240 రెసిడెన్షియల్ పాఠశాలలు, 150 బీసీ కాలేజీ హాస్టళ్లను తక్షణమే మంజూరు చేయాలన్నారు. ప్రతి హాస్టల్‌లో నాలుగు నుంచి పది కంప్యూటర్లు, లైబ్రరీ అందుబాటులో ఉంచాలన్నారు. కాలేజీ హాస్టల్ విద్యార్థులకు బాలికలకు రూ.1000, బాలురకు రూ.800 పాకెట్ మనీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్ కుమార్, బీసీ సంఘాల నేతలు అనంతయ్య, పగిళ్ల సతీష్, శివకుమార్‌యాదవ్, రాజేందర్, భీంరాజ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రాహ్మణ కార్తీక వనసమారాధన




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నటుడు సాయికుమార్



కార్యక్రమంలో పాల్గొని డ్యాన్స్ చేస్తున్న సినీ హీరో ఆది

నిజాంపేట నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బ్రాహ్మణ ఐక్య వేదిక కార్తీక సమారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమలో 50 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ నటుడు పి.సాయికుమార్‌ను బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులు ఘనంగా సత్కరించారు. సాయికుమార్ మాట్లాడుతూ, తన వృత్తి పరమైన ప్రయాణంలో తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తనపై చూపిస్తున్న ప్రేమ, గౌరవానికి బ్రాహ్మణ ఐక్య వేదిక సమాజానికి ధన్యవాదాలు చెప్తున్నానన్నారు. కవి, గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ ఏవీఆర్ మూర్తి సమాజ అభ్యున్నతి కోసం నిరంతం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నటుడు ఆది సాయి కుమార్,నటి అర్చన, డాక్టర్ శ్వేతా బృందం సభ్యులు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి. ప్రభాకర్‌రావు, త్యాగరాజ గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

19 నుంచి బంజారా భారత్ స్వర్ణోత్సవాలు



స్వర్ణోత్సవాల నగారాను మోగిస్తున్న మాజీ మంత్రి రవీంద్రనాయక్

పంజాగుట్ట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో ఈ నెల 19 నుంచి 21 వరకు బంజారా భారత్ స్వర్ణోత్సవాలను నిర్వహిస్తున్నామని అఖిల భారతీయ బంజారా మహాసేవా సంఘ్ వ్యవస్థాపకుడు, మాజీ మంత్రి రవీంద్ర నాయక్ తెలిపారు. 20న డిమాండ్ల సాధనకు జంతర్ మంతర్ వద్ద మహాధర్నాను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రముఖ దళిత నాయకులు జేబీ రాజు, దయానంద్, సంస్థ ప్రతినిధులతో కలిసి చలో ఢిల్లీ నగారాను ఆయన మోగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో లంబాడీ గిరిజనులు, ఆదివాసీల మధ్య చిచ్చు పెట్టి తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని కొంత మంది నాయకులు చూస్తున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. నాగమణి నాయక్, హనుమనాయక్, శంకర్‌నాయక్, నరేష్‌నాయక్, కేతావత్ రాజు పాల్గొన్నారు.



సహపంక్తి భోజనాలు చేస్తున్న కాలనీవాసులు

ఉత్సాహంగా 'శ్రీలా వనం మనం'

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ శ్రీలా పార్క్ ప్రైడ్‌లో ఆదివారం నిర్వహించిన 'శ్రీలా వనం మనం' కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. శ్రీలా పార్క్‌ప్రైడ్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంట్రల్ పార్కులో కాలనీ వాసుల ఐక్యత, పరిచయ కార్యక్రమం, ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా అందరూ సరదాగా ముచ్చట్లతో ఆనందంగా గడిపారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. నిర్వాహకులకు నివాసితులు కృతజ్ఞతలు తెలిపారు.



కంప్యూటర్‌ను లైబ్రరీకి విరాళంగా ఇస్తున్న మనసు ఫౌండేషన్ ప్రతినిధులు

లైబ్రరీకి కంప్యూటర్ అందజేత

మియాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మనసు ఫౌండేషన్‌కు చెందిన మన్నం వెంకట రాయుడు డిజిటల్ తెలుగు పుస్తకాలతో కూడిన కంప్యూటర్‌ను సీఆర్ ఫౌండేషన్ లైబ్రరీకి విరాళంగా అందించారు. ఆదివారం ఆయన కొండాపూర్ సీఆర్ ఫౌండేషన్‌లోని ఎస్ఆర్ఆర్ పిల్లల లైబ్రరీ, సురవరం సుధాకర్ లైబ్రరీలను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు సంబంధించిన 4,500 తెలుగు డిజిటల్ పుస్తకాలతో కూడిన కంప్యూటర్‌ను లైబ్రరీకి ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ టి.సురేష్‌బాబు, కమిటీ సభ్యులు డాక్టర్ బి.వి. విజయలక్ష్మి, జ్యోత్స్న, ఎన్.కొండయ్య, కె.అజయ్‌కుమార్ ఎం.చంద్రమౌళి, మనసు ఫౌండేషన్‌కు చెందిన దాము బాలాజీ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 21, వంకాయ 45, బెండకాయ 55, పచ్చి మిర్చి 35, బజ్జి మిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 45, క్యాబేజీ 20, బీన్స్ 55, క్యారెట్ 65, గోబి పువ్వు 30, దొండకాయ 50, చిక్కుడు కాయ 55, గోరు చిక్కుడు 65, బీట్‌రూట్ 40, క్యాప్సికం 40, ఆలుగడ్డ 26, కీర 23, దోసకాయ 23, సొరకాయ 25, పొట్లకాయ 23, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 22, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడ దుంప 45, గుమ్మడికాయ 50, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 80, పర్వల్ రూ.60, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 100. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.



పడిపూజకు హాజరైన అయ్యప్పస్వాములు

కనుల పండువగా అయ్యప్పస్వామి మహాపడిపూజ

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణతో కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాలు మారుమోగాయి. శనివారం రాత్రి కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్‌లో సన్‌రైజ్ ఇన్‌ఫ్రా ప్రాపర్టీస్ ఎండీ, కన్నెస్వామి పమ్మి అంజిరెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ నిర్వహించారు. అరుణ్ గురుస్వామి పూజను ప్రారంభించారు. వేలాది మంది అయ్యప్ప స్వాములు, అయ్యప్ప భక్తులు హాజరై మహాపడిపూజను వీక్షించి భక్తితో పరవశించిపోయారు. పూజ అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



బోరబండలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తదితరులు

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్‌దే: ఎమ్మెల్యే వివేకానంద

బోరబండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ప్రజల మద్దతుతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం ఖాయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆదివారం బోరబండ వీకర్ సెక్షన్ కాలనీ, సాయిబాబా నగర్, బాబా సైలానీనగర్, స్వరాజ్‌నగర్ బస్తీల్లో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 12ఏళ్లలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి మాగంటి గోపీనాథ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే సునీతను గెలిపిస్తాయని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, బూత్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

నేడు ప్రజావాణి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిల్ కార్యాలయాలతో పాటు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నేడు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యలను నేరుగా అధికారులను కలిసి రాతపూర్వకంగా తెలియజేయవచ్చు. సర్కిల్ కార్యాలయాల్లో పరిష్కారం కాని వాటి గురించి జోనల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసి పరిష్కారం కోరవచ్చు. ఆయా కార్యాలయాల్లో జరిగే ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొంటారు.



అన్సారీకి నష్టపరిహారం అందజేస్తున్న మదన్‌గౌడ్

కార్మికుడికి నష్టపరిహారం అందజేత

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రమాదాల్లో కార్మికులకు నష్టం జరిగితే వారికి న్యాయం జరిగేలా చూస్తామని రాష్ట్ర కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అన్నారు. షాపూర్‌నగర్ తన కార్యాలయంలో ఆదివారం ఆయన ఓ పరిశ్రమలో ప్రమాదవశాత్తు చేతివేళ్లు తెగిపోయిన కార్మికుడికి నష్ట పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా మదన్‌గౌడ్ మాట్లాడుతూ, గత నెల 25న జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఓ పరిశ్రమంలో సజాదా అన్సారీ అనే కార్మికుడు విధులు నిర్వహిస్తుండగా ప్రమాదవశాత్తు చేతి వేళ్లు రెండు మిషన్ పడి తెగిపోయాయని చెప్పారు. పరిశ్రమ యాజమాన్యం తమ కంపెనీ నష్టాల్లో ఉందని చెప్పి అతడికి పరిహారం ఇవ్వకపోవడంతో అన్సారీ తనను ఆశ్రయించాడని తెలిపారు. 1తాను పలు దఫాలు పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడగా, ఆసుపత్రి ఖర్చులు కలిపి మొత్తం రూ. లక్షా 40 వేలు మంజూరు చేశారన్నారు.



రోడ్డుపై తేలిన కంకర

కంకర తేలిన రోడ్డు..
ప్రమాదాల బారిన వాహనదారులు

గాజులరామారం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : రోడ్డుపై కంకర తేలడంతో వాహనదారులు జారి పడుతున్నారు. గాజులరామారం, కైలాస్ హిల్స్ కమాన్ వద్ద రోడ్డు అధ్వానంగా తయారైంది. కంకర, ఇసుక రోడ్డుపై పేరుకుపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈమధ్య కాలంలో అధికారులు బాక్స్ నాలాను రోడ్డు మధ్యలో ఏర్పాటు చేశారు. నాలా రోడ్డుకు ఎత్తుగా ఉండటం వల్ల కైలాస్‌హిల్స్, మహాదేవపురం నుంచి వచ్చే నీరు ఈ నాలా దగ్గర ఆగి పోయి ఎటూ వెళ్లడం లేదు. దీంతో రోడ్డంతా పాడై పోతుందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి, రోడ్డుపై నుంచి నీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీశైలంగౌడ్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి: కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ కోరారు. షేక్‌పేట డివిజన్ మధురానగర్‌లో ఆదివారం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణలతో కలిసి శ్రీశైలంగౌడ్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్‌యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, డివిజన్ నాయకులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



కాలనీ మహిళలతో మాట్లాడుతున్న భరత్‌సింహారెడ్డి

కమ్యూనిటీహాల్ పనులు త్వరగా పూర్తి చేయండి

పేట్‌బషీరాబాద్ , నవంబర్ 9(ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని బీజేపీ మేడ్చల్ జిల్లా అర్బన్ కార్యదర్శి భరత్‌సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డి నగర్ వెస్ట్‌లో ఆయన స్థానికులతో కలసి పర్యటించారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మంజూరు చేసిన నిధులతో కాలనీలో చేపట్టిన కమ్యూనిటీహాల్ పనులను భరత్‌సింహారెడ్డి ఆదివారం పరిశీలించారు. కాలనీవాసులకు ఇబ్బందులు ఏర్పడకుండా కమ్యూనిటీ పనులను తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు టి. నాగేశ్వరావు, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణపటేల్, రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ఇందిరాపార్కు వద్ద ప్రదర్శన నిర్వహిస్తున్న ఆర్ కృష్ణయ్య

హాస్టళ్లు, గురుకులాలకు భవనాలు నిర్మించాలి

- **బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య**

కవాడిగూడ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూములను అమ్మవద్దని, ఆ స్థలాల్లో ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద వందలాదిమంది విద్యార్థులతో భారీ ప్రదర్శన, మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను అమ్మితే భావితరాలకు ఏమీ మిగలదని, ప్రభుత్వ భూముల వేలాన్ని అడ్డుకుంటామన్నారు. భవన నిర్మాణాలకు 80శాతం గ్రాంట్ కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, మల్టీనేషనల్ కంపెనీల నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ తీసుకొని భవనాలను నిర్మించాలన్నారు. దీని కోసం పార్లమెంటు సభ్యులందరం కృషి చేస్తామన్నారు. అద్దె భవనాల్లో విద్యార్థులు చాలీచాలని వసతులతో ఇబ్బందులు పడుతున్నారని, అన్ని వసతులతో సొంత భవనాలు నిర్మిస్తే హాస్టల్, గురుకుల విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హాస్టళ్లకు 8 నెలల మెస్ బిల్లులు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ ర్యాగ అరుణ్‌కుమార్, బీసీ సంఘాల నేతలు జి అనంతయ్య, పగిళ్ల సతీష్, శివకుమార్‌యాదవ్, సి రాజేందర్, భీంరాజ్, అజయ్, అంజిగౌడ్, బోయ గోపీ తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 భోజనం అదరహో!

- ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం
- రుచికరమైన ఆహారం అందిస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్
- క్యాంటీన్ల వద్ద క్యూ కడుతున్న పేదలు

పేట్‌బషీరాబాద్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ క్యాంటీన్లు పేదలకు వరంలా మారాయి. ఈ కేంద్రాల్లో రోజూ ఉదయం 7 నుంచి 9 గంటల వరకు అల్పాహారం, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు భోజనం అందిస్తున్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు మాత్రం పేదలకు అన్నపూర్ణలా కడుపు నింపుతున్నాయని పాదచారులు ఆటో డ్రైవర్లు, అభాగ్యులు అంటున్నారు.

రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఐడీపీఎల్ చౌరస్తాలో ఇటీవల ఇందిరమ్మ క్యాంటీన్‌ను ప్రభుత్వం, జీహెచ్ఎంసీ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ క్యాంటీన్ వద్ద పెద్ద సంఖ్యలో పేదలు క్యూలో నిలబడి ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం తింటున్నారు. కోకాపేటలోని హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా నగరంలోని ఇందిరమ్మ క్యాంటీన్లకు అల్పాహారం, భోజనం సరఫరా అవుతుండగా, క్యాంటీన్ల నిర్వహణ, పర్యవేక్షణ మాత్రం జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో సాగుతోంది. ఉదయం ఇడ్లీ, పూరీ, దోశ, వడ, ఉప్మా, మధ్యాహ్నం అన్నం, పప్పు కూర, సాంబారు. మజ్జిగతో రోజూ 120 మందికి పైగా భోజనం చేస్తుంటారని నిర్వాహకులు తెలిపారు. వృద్ధులు, తోపుడు బండ్లవారు, నిరుద్యోగులు, యాచకులు.... ఆ సమయానికి ఆకలైన వారు ఎక్కువగా ఈ కేంద్రం ద్వారా తమ ఆకలిని తీర్చుకుంటున్నారురు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ క్యాంటీన్ పథకం ఎంతో మంది నిరుపేదలకు ఆకలి తీరుస్తోంది. భోజనం చేసిన వారు 5 రూపాయలకు ఇంత రుచికరమైన భోజనం అందించడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.



క్యూలో నిలబడి అన్నం తీసుకుంటున్న పేదలు

మాలాంటి వారికి ఎంతో మేలు

ఇందిరమ్మ క్యాంటీన్‌లో పెడుతున్న అల్పాహారం, భోజనంతో కడుపు నిండుతోంది. నాణ్యమైన భోజనం అందించడం వల్ల మాలాంటి వారికి ఎంతో మేలు జరుగుతోంది. క్యాంటీన్‌లో పని చేసే వారు ఓపికతో సేవలందిస్తున్నారు. ఇలాంటి క్యాంటిన్‌లను ఎక్కువగా అడ్డా కూలీలు ఉన్న ప్రాంతంలో నెల కొల్పాలి. రోజంతా పని చేస్తే వచ్చిన డబ్బులో మార్కెట్‌కు 500 వందల రూపాయలు తీసుకువెళ్తే 5 రకాల కూరగాయలు కూడా రావడం లేదు. ఇలాంటి సమయంలో కూడా 5 రూపాయలకే భోజనాన్ని ప్రభుత్వం అందజేయడం వల్ల కొంత డబ్బును ఆదా చేసుకుంటున్నాం. **- రాజయ్య, కూలీ.**



హెచ్‌ఎంటీ కంపెనీ ముందు భాగంలోని అటవీ ప్రాంతం



అడవిలో తిరుగుతున్న పోకిరీలు

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా...
హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం

- గస్తీ లేక పెట్రేగిపోతున్న పోకిరీలు

కుత్బుల్లాపూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : చింతల్ ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న హిందూస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్‌ఎంటీ) అటవీ ప్రాంతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారుతోంది. వందలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ అటవీ ప్రాంతంలో ఉదయం 5 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4నుంచి 6గంటల వరకు సమీపంలోని కాలనీల ప్రజలు ఇక్కడ వాకింగ్, జాగింగ్, యోగా తదితర వ్యాయామాలు చేసుకుంటారు. చెట్లు లేని ప్రాంతంలో సెలవు రోజుల్లో విద్యార్థులు, యువకులు క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, రన్నింగ్ వంటివి ఆడుకుంటారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ ..ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల తర్వాత ఈ ప్రాంతాన్ని పోకిరీలు, మద్యం ప్రియులు తమ అడ్డాగా మార్చుకుంటున్నారు. పోకిరీలు ఇక్కడికకి మద్యం బాటిళ్లు తెచ్చుకొని తాగి నిత్యం గొడవ పడుతున్నారని పలువురు స్థానికులు చెప్తున్నారు. ఇక్కడ ఉన్న కొన్ని భవనాల్లో జూదం ఆడటంతో పాటు బెట్టింగులకు కూడా పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే, గంజాయి బ్యాచ్‌లు కూడా ఇక్కడ సంచరిస్తున్నాయని చెప్తున్నారు.



చెట్ల మధ్యలోని ఓ గుండు వద్ద ఖాళీ మద్యం బాటిళ్లు

నిఘా లోపంతోనే..

హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ చుట్టూ విస్తరించి ఉంది. పోలీస్ స్టేషన్ ఎదురుగానే ఉన్న అటవీ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. వాకింగ్ కోసమని ఎంతో మంది మహిళలు, యువతులు ఇక్కడికి వస్తుంటారు. అయితే అప్పటికే మద్యం తాగి ఉన్న పోకిరీలోలు వీరి పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా ఉండగా, నిత్యం గస్తీ నిర్వహించే పోలీసులతో పాటు హెచ్‌ఎంటీ సెక్యూరిటీ విభాగం సిబ్బంది ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు స్పందించి అటవీ ప్రాంతంపై నిఘా పెంచితే ఇలాంటి కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని పలువురు అంటున్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నటుడు సాయికుమార్, ముఖ్య అతిథులు

ఘనంగా బ్రాహ్మణ కార్తీక సమారాధన

- **సినీ నటుడు పి.సాయికుమార్‌కు ఘనంగా సత్కారం**

నిజాంపేట నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని పుచ్చలపల్లి లీలా సుందరయ్య ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బ్రాహ్మణ ఐక్య వేదిక కార్తీక సమారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమలో 50 సంవత్సరాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ నటుడు పి.సాయికుమార్‌ను బ్రాహ్మణ ఐక్య వేదిక సభ్యులు ఘనంగా సత్కరించారు. సాయికుమార్ మాట్లాడుతూ, తన వృత్తి పరమైన ప్రయాణంలో తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. తనపై చూపిస్తున్న ప్రేమ, గౌరవానికి బ్రాహ్మణ ఐక్య వేదిక సమాజానికి ధన్యవాదాలు చెప్తున్నానన్నారు. కవి, గేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ ఏవీఆర్ మూర్తి సమాజ అభ్యున్నతి కోసం నిరంతం కృషి చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నటుడు ఆది సాయికుమార్, నటి అర్చన, డాక్టర్ శ్వేతా బృందం సభ్యులు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పి. ప్రభాకర్‌రావు, త్యాగరాజ గానసభ అధ్యక్షుడు కళా వీఎస్ జనార్ధన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో డ్యాన్స్ చేస్తున్న హీరో ఆది, హీరోయిన్ అర్చన

'డబుల్' ఇళ్ల వాసుల సమస్యల పరిష్కారానికి కృషి

- **మాజీ సర్పంచ్ కావలి గణేష్**

దుండిగల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : దుండిగల్ గ్రామంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వాసులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆదివారం కాలనీలో ప్రత్యేకంగా సమావేశమై చర్చించుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ వాసుల కాలనీలో వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలతో పాటు లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఎదుర్కొంటుంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో బ్లాక్ అధ్యక్షుడు నర్సింగరావు, జనరల్ సెక్రటరీ మాజర్‌బాయ్, వాఫుల శ్రీనివాస్, దొంతి మహేష్, డబుల్ బెడ్‌రూమ్ వాసులు పాల్గొన్నారు.

ఇంట్లో అగ్నిప్రమాదం: కాలిపోయిన సామగ్రి, నగదు



కాలిపోయిన సామగ్రి

పేట్‌బషీరాబాద్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : ఇంట్లో అగ్నిప్రమాదం జరిగి మొత్తం సామగ్రి, నగదు కాలి బూడిదైన ఘటన జీడిమెట్ల గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం యాదరాజుపల్లెకు చెందిన బి. నరేష్ జీవనోపాధి కోసం రెండేళ్ల క్రితం నగరానికి వలస వచ్చాడు. జీడిమెట్ల గ్రామంలో శంకర్ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి అద్దెకుంటూ ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం ఉదయం రోజూ మాదిరిగానే నరేష్ ఆటో పనికి వెళ్లగా, భార్య కూడా పనికి వెళ్లింది. కొద్దిసేపటికి నరేష్ ఇంటి నుంచి పొగ వస్తుండగా గమనించిన ఇంటి యజమానులు నరేష్ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. వారు ఇంటికి వచ్చి చూసే సరికి ఇంట్లోని వస్తువులు, బియ్యం, ఆటో కొనుక్కోవడానికి తెచుకున్న రూ. 80 వేలు కాలి బూడిదయ్యాయి. షార్ట్ సర్క్యూట్‌తో ఈ ప్రమాదం జరిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. ఇంట్లోని సామగ్రి మొత్తం కాలి బూడిదవ్వడంతో రోదిస్తూ పడ్డామంటూ బాధితులు రోధించిన తీరు స్థానికుల హృదయాలను కలచివేసింది.



కాలనీ బోర్డుకున్న స్తంభానికి చుట్టుకొని ఉన్న పాము



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

చిల్డ్రన్స్ పార్కులో పాముల కలకలం

- భయాందోళనకు గురైన చిన్నారులు, తల్లిదండ్రులు
- 'పిల్లల కోసం పార్కులు నిర్మించండి, పాముల కోసం అడవులు నిర్మించొద్దు ' అని నిరసన

నిజాంపేట నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ ఎన్‌ఆర్‌ఐ కాలనీ, చత్రపతి శివాజీ కాలనీలోని చిల్డ్రన్స్ పార్కులో పాముల కలకలంతో చిన్నారులు, స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు పిల్లలతో కలిసి స్థానికులు ఆదివారం ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. 'పిల్లల కోసం పార్కులు నిర్మించండి, పాముల కోసం అడవులను నిర్మించవద్దు' అంటూ పార్కులో ప్రదర్శన నిర్వహించారు. పార్కులోని గేటు ముందు గోడ పక్కన ఉన్న చెట్ల మీద రెండు పాములు కనిపించాయి. వాటిని చూసి పిల్లలు, వారి తల్లిదండ్రులు భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ, పాములు నిత్యం పార్కులో తిరుగుతున్నాయి. గతంలో తాము పిల్లల కోసం పార్కు కావాలని కోరాం కానీ, పాముల కోసం అడవుల్లాగా చెట్లు పెంచడం వల్ల ఇబ్బందిగా మారిందన్నారు. దానికి తోడు 40 ఫీట్ల రోడ్డును శుభ్రం చేయకపోవడం వల్ల పాములు యథేచ్ఛగా తిరుగుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని పార్కు చుట్టూ ఉన్న రోడ్డులను శుభ్రం చేయించడంతో పాటు పార్కులో చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకొని ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఎన్‌ఆర్‌ఐ కాలనీవాసులు డిమాండ్ చేశారు.

ఎప్పుడు కూలిపోతాయో?

- శిథిలావస్థకు చేరి ఒరిగిన విద్యుత్ స్తంభాలు
- భారీ గాలివేస్తే ఊగుతున్నవైనం
- భయాందోళనకు గురవుతున్న స్థానికులు
- పాతవి తొలగించి కొత్తవి పెంచుతున్న జనం

కుత్బుల్లాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా మారాయి ఆయా. బస్తీలు, కాలనీలు ఏర్పడినప్పుడు నాటించిన స్తంభాలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరి పక్కకు ఒరిగిపోయాయి. కేవలం విద్యుత్ తీగలపై ఆధారపడి నిలబడ్డాయని, భారీ గాలులు వీచినప్పుడు ఊగుతున్నాయని స్థానికులు చెప్తున్నారు. చింతల్ డివిజన్ వివేకానందనగర్‌లోని స్వామి వివేకానంద విగ్రహం నాలుగు రోడ్ల వద్ద స్తంభం కేవలం తీగల ఆధారంగా నిలబడి ఉంది.

- చింతల్ రెసిడెంట్స్ రోడ్డు ఇంటి నెంబర్ 5-284 ఎదురుగా, ఇంటి నెంబర్ 5-472 వద్ద స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ డివిజన్ ప్రసూననగర్ రామాలయం పక్కన స్తంభం పక్కకు ఒరిగి కూలిపోయేలా ఉంది. అలాగే, భగత్‌సింగ్‌నగర్ శ్మశాన వాటిక ప్రహరీ పక్కన గల స్తంభం కూడా చాలా ప్రమాదకరంగా ఉంది. ఇవి అన్నీ ఎప్పుడు కూలిపోయి ఎవరిపై పడతాయోననే ఆయా కాలనీల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
- అంతర్గత రహదారుల్లో వంగిపోయి కేవలం విద్యుత్ తీగలు ఆధారంగా నిలబడ్డ స్తంభాలను తొలగించి ప్రమాదాలను అరికట్టాలని ఆయా కాలనీల ప్రజలు సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.



ప్రసూననగర్ రామాలయం వద్ద తీగలపై వేలాడుతున్న స్తంభం



చింతల్‌లో 5-284 ఎదురుగా ఒరిగిన స్తంభం



ఇంటి నెంబర్ 5-472 ఎదురుగా స్తంభం పరిస్థితి



భగత్‌సింగ్‌నగర్ స్మశాన వాటిక వద్ద ఒరిగిన స్తంభం